# నా పాలిటి దేవుడు

-వై. కె. మూర్తి

కమల కళ్ళ నిండా నీళ్ళు నిండుకున్నాయి. ఈ సంబంధం తప్పిపోతుందని ఎంతో కుమిలిపోసాగింది. తప్పిపోతే పోయింది. విషయాన్ని అమ్మా నాన్నకు చెబితే... వాళ్ళు బ్రతుకుతారా? యిప్పటికే తనకు పెళ్ళి చేయలేని వారి నిస్సహాయతకు ఎంతో దిగులు పడిపోతున్నారు. భగవాన్... అతనే యితను కావాలా?

కానీ ఆమె ఎంతో ఆశ్చర్యపోయేలా ఉత్తరం వచ్చింది. 'మీ అమ్మాయి నచ్చింది... లగ్గాలు పెట్టుకుందామని'. ఆ యింట్లో సంతోషపు మతాబులు వెలిగాయి... కానీ కమల గడగడ వణికిపోయింది.

కమల ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. తండ్రి బట్టల కొట్లో పద్దులు రాస్తాడు. ఉన్న ఒక్క కూతురు పెళ్లి చేయడానికి ఐదు సంవత్సరాల నుండి ఎంతో సతమతమైపోతున్నాడు. పెద్దగా అందగత్తె కాదు. పెద్ద కట్నం యివ్వలేరు... జాబ్ వుంది... దాన్ని ప్లస్ పాయింట్‌గా ఎంత మంది చూస్తున్నారు? రావటం... నచ్చకపోవటం లేదా కట్నం దగ్గర చిట్లిపోవటం జరగసాగాయి. కమల మనసెంతో నలిగిపోయింది. అలాంటి సమయంలోనే గిరితో పరిచయం కావడం జరిగింది. సంవత్సరంలో ఎంతో స్నేహం పెంచుకున్నారు. వేరే వూరు ట్రాన్స్‌ఫర్ అయింది అతనికి. అయినా మధ్యమధ్య అతను వచ్చి ఆమెను ఓదార్చటంతో అతను మనసున్న మనిషిగా అంచనా వేసుకోటానికి కారణమయింది. పెళ్ళి చేసుకుంటానని అంటే ఉప్పొంగి పోయింది కమల... చెల్లెలు పెళ్ళి కాగానే చేసుకుందామని అన్నాడు. విషయం అందరికీ అప్పుడే చెప్పవద్దనుకున్నారు. అతను బిజీగా వున్నానని లెటర్స్ రాయటం, కమల సమాధానం యివ్వటం, అతను నెలకోసారి రావటం... చాలా రోజులు గడుస్తున్నాయి.

ఒకసారి లెటర్‌లో బాగా జ్వరం వచ్చిందని రాశాడు. కమల మనసును సమాధానపరచుకోలేక వెళ్ళింది ఆ వూరికి... అతను రూమ్‌లోనే వున్నాడు. పెద్దగా చిక్కినట్లు ఏమనిపించలేదు కమలకు... కాస్త గడ్డం పెరిగింది అంతే... అదే మాట అంటే... "ఛీ నువ్వు రాతి గుండె ప్రేయసివి" అని ముద్దుగా విసుక్కుంటున్న అతన్ని మురిపెంగా చూసింది.

ఆ మధ్యాహ్నం అతనితో చనువుగా మాట్లాడుతూ వద్దనుకుంటూనే అతని చేతుల్లో వరిగిపోయింది... ఫలితం... యిదిగో యిలా.

గిరి నుండి లెటర్స్ రావటం తగ్గటంతో తల్లడిల్లిపోతూ లెటర్ రాసింది. సమాధానం లేకపోవటంతో అతని దగ్గరకి వెళ్ళింది.

"పిచ్చిమొహమా? ఎన్ని యుగాలు గడిచినా మీ చరిత్ర యింతే... ప్రేమ అనటమే ఆలస్యం చేతుల్లో వాలిపోవటమే... ఎలా వుంది నా నటన... బాగుందా?"

నటనా దిమ్మెరపోయింది.

"లేదంటే నిజమా? యింత అందమైన ముఖం నాకు దొరకదనా? యింకో విషయం చెప్పనా. నువ్వు స్పృహ పోతావేమో. నాకు పెళ్లయింది, యిద్దరు పిల్లలు కూడా... దానికి విడాకులిచ్చాననుకో... నేను ప్రస్తుతం చేసేది యిదే... వల విసరటం, వారితో వారి జీవితాంతం ఆడుకోవటం. పకపక నవ్వుతున్న అతన్ని గుడ్లప్పగించి చూడటం తప్ప ఏమీ చేయలేకపోయింది... అతని గురించి చెబుతున్న మరికొన్ని విషయాలు విని వెనక్కి వచ్చేసింది... మనసు దిటవు చేసుకుని ఆఫీసుకు వెళ్తున్న కమలకు మరో షాక్... తను... తనకు ప్రెగ్నెన్సీ... మరో వూరు పోయి టెస్ట్ చేయించుకుంది. విషయం తెలుసుకుని మనసులో ఏడ్చింది. తల్లడిల్లిపోయింది. తన మనసులో మాట మనసులోనే దాచుకుంది.

రెండు రోజుల్లో వస్తానని విజయవాడ వెళ్లింది... తల్లీ తండ్రిని మోసం చేస్తున్నందుకు కుమిలిపోయింది. విషయం తెలిస్తే వాళ్లు బ్రతుకుతారా? ఏదో మొండి ధైర్యం తెచ్చుకుంది కమల. ప్రయత్నం చేయటం తన వంతు... ఫలితం లేకుంటే విజయవాడలో చావటానికి ఎన్నో మార్గాలున్నాయి.

'ఏక్సిడెంట్‌లో చనిపోవచ్చు... ఏ రైలు క్రిందో పడొచ్చు... లేదా కృష్ణా నదిలో దూకితే సరి... యిలా ఎన్నెన్నో ఆలోచనలు... డాక్టర్ సీతాదేవి అన్న బోర్డ్ చూసి రిక్షా ఆపింది. యింకా డాక్టర్ రాలేదు. కుర్చీలో ఓ పెద్ద మనిషి పేపర్ చదువుతున్నాడు.

"ఏమండీ'–

పేపర్ తొలగించి చూశాడు... యాభై పైనే వయసుండవచ్చేమో అనుకుంది... అతన్ని అడిగి వివరాలు తెలుసుకుంది. మాటల్లో పద్దారిద్దరూ. కాంపౌండరు సిస్టరు అటూఇటూ తిరుగుతున్నారు. అతని మాటలను బట్టి ఎంతో మంచివాడుగా ఊహించుకుంటూ...

"మీ కూతురులాంటి దాన్ని. నాకో సహాయం చేయగలరా?" అంటూ కన్నీళ్లతో అడుగుతున్న కమలను ఆశ్చర్యంగా చూశాడతను.

"నన్ను బ్రతికించండి... మా యింటి పరువు మర్యాదలు మీ చేతుల్లో వున్నాయి. ఈ ఒక్క సహాయం చేస్తే మీకు బ్రతికినంత కాలం రుణపడి వుంటాను" రెండు చేతులూ జోడిస్తూ అటుఇటు చూస్తూ ఏడుపు ఆపుకుంటున్న ఆమెను చూస్తూ లేచి ప్రక్కన కూర్చుని "ఏం కావాలమ్మా... చెప్పు... నా చేతనయిన సహాయం చేస్తాను."

"నాకు... నాకు అబార్షన్ చేయించాలి... నేను మీకు సంబంధించిన అమ్మాయినని చెప్పాలి– ప్లీజ్... ఈ సహాయం చేయండి" అంటూ గభాలున వంగి అతని పాదాలను తాకిన కమలను ఆపి ఆమె నుండి విషయాన్ని అంతా తెలుసుకున్నాడు.

"డాక్టర్ మంచివారేనా?"

చిన్నగా నవ్వారు ప్రసాదరావు గారు.

"బాగా తెలిసినావిడ... ఎంతో మంచిది"... తర్వాత ఆయన ఏం చెప్పారో గాని కమలకు అబార్షన్ జరిగిపోయింది... వచ్చే ముందు అతని పాదాలకు ఎన్నిసార్లు నమస్కరించిందో... ఎన్నోసార్లు పిచ్చి పిల్ల అంటూ ఆప్యాయంగా తల నిమిరిన ఆ స్పర్శను తను ఏనాడో మర్చిపోయింది. మానుతున్న గాయం రేగినట్లయింది. పెళ్ళి చూపులకు ప్రసాదరావు కొడుకుతో రావడంతో బిగుసుకుపోయింది. తనను చూసి ముందు అతని కళ్ళల్లో ఆశ్చర్యం. తర్వాత ఎంతో సరదాగా మాట్లాడటంతో వళ్లంతా అదోలా అయింది.

పెళ్లయిపోయి అత్తవారింటికి వచ్చింది... భర్త యింజనీరు... తన అదృష్టానికి మురిసిపోలేకపోతోంది... మనుషుల్లో యింత మంచి మనసున్న వాళ్లు వుంటారా? భగవాన్... ఏమిటి ఈయనగారి తత్వం... ఏమీ జరగనట్లే మాట్లాడతారేమిటి? భర్త అత్తగారు ఆడపడుచు ఎంత ప్రేమగా చూస్తున్నారు తనని... ముందు జీవితమే లేదనుకున్న తనకి యింత మంచి జీవితమా? యిది కలా? నిజమా? దిగులు, భయం, మధ్య మధ్య సంతోషం– వీటి మధ్యనే ఆరు నెలలు గడిచాయి. ఆరోజు కమల భర్త హైదరాబాదు వెళ్లాడు ఏదో పని వుందని... అత్తగారు, ఆడపడుచు సినిమాకి వెళ్లారు. మామ గారితో "భోజనానికి రండి" అని చెప్పాలని హడా విడిగా వచ్చిన కమల కొయ్యబారిపోయింది ఆ

## "యే మేరే వతన్‌కే లోగో..."

**ఆ**మె ఒక వ్రాయని వృత్తం!
మత్త'కోకిల'!?

ఆమె పాడిందాని కన్నా–
రికార్డె అరిగిందే ఎక్కువ!?

మన చెవుల తుప్పును–
తన పాటల ఈకలతో వదలగొట్టింది!?

అప్పట్నుంచీ మన 'చెవులు'
పాట'ల తా'ళాల్నే చెరుస్తున్నాయి!?

*('భారతరత్న' లతా మంగేష్కర్‌కు స్వాతంత్ర్య దిన శుభాకాంక్షలతో...)*

–లకుమ

గొంతు విని. అది... అది గిరిది.

"ఏవీ ఆ లెటర్స్?"

"యివిగో, డబ్బు యివ్వండి" లెటర్స్ లాక్కుని ఫోన్ దగ్గరికి నడిచాడు ప్రసాదరావు గారు. భయపడుతూ లేచి నిల్చున్నాడు గిరి.

'యస్ నేనే... లాయర్ ప్రసాదరావుని... నేను ఒకతని విషయం చెప్పాను గుర్తుందా. అదేనయ్యా బాబూ, ఎంతో మంది ఆడపిల్లల్ని మోసం చేసి బ్లాక్‌మెయిల్ చేయటం వగైరాలు... అతను యిప్పుడు నా గదిలో వున్నాడు... అరె... అరె" అంటూ ఫోన్ పెట్టేసి పరుగు పెడుతున్న గిరితో "ఏయ్ ఏయ్ రాస్కెల్... అంటున్నా అతను వేగాన్ని పెంచటం చూసి పకపక నవ్వుతూ వెనక్కి తిరిగి 'కమలా' అన్నాడు.

రెండు చేతులూ జోడించి కన్నీళ్లతో నిలబడిన కమల తలపై ప్రేమగా నిమిరి "పిచ్చి పిల్ల" అన్నారు.

"వాడు పది రోజుల క్రితం నీ గురించి చెప్పాడమ్మా... నేను నమ్మినట్లు నటించాను. లెటర్స్ చూపిస్తానన్నాడు... చూపిస్తే కొడుకు కోడల్ని.. సంసారం ఎందుకు పాడు చేయాలని డబ్బు యిస్తానన్నాను. అదయితే ఆశ బాగా వుంటుంది. అన్నట్లుగానే లెటర్స్ తెచ్చాడు. అందుకే మీ అత్తయ్యను, అమ్మాయిని సినిమాకి పంపాను... యింక నీకేం భయం లేదమ్మా... కంటి నిండా నిద్రపో... వాడేదో చేస్తాడని కంగారుపడకు."

"నిజంగా యస్.ఐ. గారు వచ్చి వుంటే."

"నా ఫ్రెండ్ కూతురిని యిలా చేస్తే చనిపోయిందని చెప్పేవాడిని. చూడు కమలా... మీ మామగారు అల్లాటప్పా మనిషి గాడు. అవసరమైనప్పుడు అబద్ధాన్ని నిజం, నిజాన్ని అబద్ధంగా చేయగల లాయరు. తప్పదమ్మా అవసరం అలాంటిది" అంటూ ఆ లెటర్స్‌ను మరికొన్ని కాగితాల మధ్య వేసి పెరట్లో తగులబెడుతున్న మామగారి ఋణం ఎలా తీర్చుకోవాలో తెలియక 'నా పాలిటి దేవుడు' అంటూ అతని పాదాలపై వాలిపోయింది ఆనందాశ్రువులతో కమల. ■

# పొగ మంచు

భ్రమ!
ఎంత అద్భుతమైన రెండక్షరాలు!!
భ్రమే లేకుంటే
ఈ ప్రపంచం ఎంతో కొంత నిస్సారం కదా!

"నా కోడి కుంపటి లేకపోతే
ఊరికి తెల్లారదు"
వెనకటికో అవ్వను
కాదనటానికి నువ్వెవరు
ఎవరి భ్రమ వాళ్లిష్టం.

చుట్టూ వున్నది ఆత్మీయులే
మరి అంతర్గత తామరాకు మీద
ఒంటరితనం నీటి బొట్టేమిటి?
అంతా జలజీవ కాంతులే
మరి మరీచికలుగా మారటమేమిటి?

అంతా నీ మూలంగానే
ప్రతిదానికీ
నువ్వే కేంద్ర బిందువనుకుంటావు
నునులేత పొగమంచు లాంటి
భ్రమావరణం చుట్టెయ్యకపోతే
నీ మెదడులో
సాగర కెరటాలు హోరెత్తిపోవూ!
గుండెల్లో
హిమపాతాలు గడ్డ కట్టుకుపోవూ!

ఉన్నది ఉన్నట్టుగా చూసే
భావాతీత స్థితి
అది తపస్సుకే సాధ్యం.
నువ్వనుకున్నట్టే ఉందంటే
అది అహంకారం.
అంతదాకా మనస్సు
భ్రమ చుట్టూ తిరిగే
భ్రమరం.
వద్దన్నా వినదు
అదొక నిరంతర వలయం.

-ఎన్. అరుణ